APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth

విలేకరులు కావలెను

స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు

కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు మండల రిపోర్టర్స్ కావలెను.

స్ఫూర్తి పత్రిక Voice of Truth

గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.

ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.

ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక : 209 | పేజీలు : 04 వెల రూ. 2/- | శనివారం 19-09-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 209 | PAGES : 04 PRICE : 2 | SATURDAY 19 SEPTEMBER 2026

## దానం నాగేందర్‌పై అనర్హత వేటు

- ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు తెలంగాణ హైకోర్టులో బిగ్ షాక్ తగిలింది.
- ఆయనను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటిస్తూ హైకోర్టు శుక్రవారం సంచలన తీర్పును వెలువరించింది.




ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు తెలంగాణ హైకోర్టులో బిగ్ షాక్ తగిలింది. ఆయనను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటిస్తూ హైకోర్టు శుక్రవారం సంచలన తీర్పును వెలువరించింది. 2024 ఏప్రిల్ 23వ తేదీ నుండి అమలులోకి వచ్చేలా ఆయన ఎమ్మెల్యే పదవికి అనర్హుడని న్యాయస్థానం స్పష్టం చేసింది. మిగతా 2లో

## రాయలసీమ పౌరుషం ఏమిటో చూపిస్తాం: విజయసాయిరెడ్డి

- సీమ ప్రాంత అభివృద్ధికి ప్రతిరూపంగా కొత్త పార్టీ రాబోతోందన్న విజయసాయిరెడ్డి
- టీడీపీ, వైసీపీ రెండూ కుటుంబ రాజకీయాలకే ప్రాధాన్యతనిచ్చాయని విమర్శ
- యువత భాగస్వామ్యంతో సీమను తిరిగి రతనాలసీమగా మారుస్తానని హామీ



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త శకం ప్రారంభం కాబోతోందని, రాయలసీమ ప్రాంత అభివృద్ధి, స్థానిక ప్రజల ఆత్మగౌరవానికి ప్రతిరూపంగా త్వరలోనే మిగతా 2లో

## ప్రజాస్వామ్య విలువలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట



- నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.
- శుక్రవారం ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ చివరి సర్వసభ్య సమావేశానికి హాజరైన మంత్రి మండల పరిషత్ సభ్యులను అభినందిస్తూ, ఐదేళ్ల పదవీకాలంలో ప్రజలకు అందించిన సేవలను ప్రశంసించారు.

ఆత్మకూరు: నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ చివరి సర్వసభ్య సమావేశానికి హాజరైన మంత్రి మిగతా 2లో

## 22ఏ పై ప్రభుత్వం కీలక నిర్ణయం..

# హైలెవల్ కమిటీ ఏర్పాటు

### ఫ్యూచర్ సిటీలో వరల్డ్ క్లాస్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

- ఛైర్మన్‌గా సీసీఎల్ఏ ని కమిషనర్ లోకేశ్ కుమార్
- ఇద్దరు ఉన్నతాధికారులు సభ్యులుగా నియామకం
- భూ యజమానుల విజ్ఞప్తుల పరిశీలన
- క్షేత్రస్థాయి సమస్యలపై కమిటీ దృష్టి
- పరిష్కారానికి కార్యాచరణ రూపొందించనున్న కమిటీ
- తెలంగాణలో సెక్షన్ 22-ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.
- ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం పోస్టు పెట్టారు. డిసెంబర్ నుంచి హైదరాబాద్‌లో హార్వర్డ్ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ సమ్మిట్ జరగనుందని వెల్లడించారు.




ప్రపంచం చూపు ఇప్పుడు హైదరాబాద్ వైపే ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పెట్టుబడులు, వ్యాపారాలకే కాదని.. నాలెడ్జ్, స్కిల్స్, టాలెంట్, ఇన్నోవేషన్‌కు హైదరాబాద్ హబ్‌గా ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం పోస్టు పెట్టారు. డిసెంబర్ నుంచి హైదరాబాద్‌లో హార్వర్డ్ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ సమ్మిట్ జరగనుందని వెల్లడించారు. ఇందులో భాగంగానే ఖఖ బిజినెస్ స్కూల్స్, యూనివర్సిటీల ప్రతినిధులతో కీలక భేటీ అవుతామని తెలిపారు. **MIT, Purdue, University of London, Virginia Tech, Northeastern**తో భాగస్వామ్యాలపై చర్చలు జరుగుతాయని వివరించారు. ఫ్యూచర్ సిటీలో వరల్డ్ క్లాస్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. మిగతా 2లో

## వేల కోట్ల విలువైన భూములను ఆక్రమిస్తున్నారని పరస్పరం బట్టబయలు చేసుకుంటున్నారు.



- నిరంకుశ నిజాం ఆదర్శమా?
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు, బీఆర్ఎస్-కాంగ్రెస్ నేతలు పరస్పరం చేసుకుంటున్న ఆరోపణలు చూస్తుంటే ఆ రెండు పార్టీల అసలు నైజం ఏమిటో ప్రజలు స్పష్టంగా గమనించాల్సిన అవసరం ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు అన్నారు
- గతంలో కేసీఆర్ పదేపదే నిజాంను మంచి పరిపాలకుడని, గొప్ప పనులు చేశాడని కీర్తిస్తే మొన్న అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి సైతం నిజాం చాలా గొప్ప మనిషంటూ పొగడ్తలతో ముంచెత్తడం ఈ రెండు పార్టీల వక్ర వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు.

అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు, బీఆర్ఎస్-కాంగ్రెస్ నేతలు పరస్పరం చేసుకుంటున్న ఆరోపణలు చూస్తుంటే ఆ రెండు పార్టీల అసలు నైజం ఏమిటో ప్రజలు స్పష్టంగా గమనించాల్సిన అవసరం ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు అన్నారు. దిల్లీలో శుక్రవారం నిర్వహించిన మిగతా 2లో

## మిగతా ఫిరాయింపుదారులకు

# ఇదే గతి పడుతుంది


### దానంపై వేటు..'సత్యమేవ జయతే'

- ఖైరతాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన దానం నాగేందర్‌ను తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు ద్వారా అనర్హుడిగా ప్రకటించింది.
- ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఆయన ఎమ్మెల్యే పదవిని రద్దు చేస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది.
- గతంలో బీఆర్ఎస్, బిజెపి దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేస్తూ అసెంబ్లీ స్పీకర్ ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు తోసిపుచ్చింది.



ఖైరతాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన దానం నాగేందర్‌ను తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు ద్వారా అనర్హుడిగా ప్రకటించింది. ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఆయన ఎమ్మెల్యే పదవిని రద్దు చేస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. మిగతా 2లో

## లోకేశ్ ప్రత్యేక చొరవ... ఏపీకి ఐటీ, క్వాంటం కంపెనీల క్యూ..



వేల ఉద్యోగాలకు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్

ఐటీ మంత్రి నారా లోకేశ్ కృషితో ఏపీకి తరలివస్తున్న టెక్ కంపెనీలు

రూ.526 కోట్ల పెట్టుబడులతో 10 ఐటీ ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం

విశాఖలో డెలాయిట్, ముత్తూట్ ఫిన్‌కార్ప్ భారీ ఆపరేషన్స్ సెంటర్ల ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు మిగతా 2లో

## పులిచింతల ఎగువ, దిగువన

# తెలంగాణ లిఫ్ట్‌లు కడుతున్నా నోరెత్తని బాబు

### 'కరువు' ముందే తెలిసినా కళ్లు మూసుకున్నారు

- పోలవరం ఎత్తులోనూ రాజీతో రాష్ట్రానికి తీరని నష్టం.. పుష్కర, పురుషోత్తపట్నం లిఫ్టులు గతంలోనే ఉన్నవే
- వాటిని ఆపరేట్ చేసి తానే నీళ్లు తెచ్చినట్టుగా బాబు ప్రచారం
- రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితులపై పార్టీ జిల్లాల అధ్యక్షులు, రీజినల్ కో--ఆర్డినేటర్లతో వైఎస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



రాష్ట్రంలో ఉన్నది 'ఎల్‌నినో' ఎఫెక్ట్ కాదు.. 'ఎల్లో నినో ఎఫెక్ట్' అని.. ఇది ప్రకృతి వల్ల వచ్చిన కరువు మాత్రమే కాదని, సీఎం చంద్రబాబు నిర్వాకం వల్లే మరింత తీవ్రత పెరిగిందని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎల్‌నినో ప్రభావంపై ఫిబ్రవరి 4నే వెల్లడించిన మిగతా 2లో

## లిక్కర్ కేసులో ఇరికించాలని చూస్తున్నారు



- కేంద్రమంత్రి పెమ్మసాని తనపై కుట్రలు చేస్తున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. లిక్కర్ కేసులో తనను ఇరికించాలని చుస్తున్నారని అసలు లిక్కర్ కేసుతో తనకు సంబంధం ఏంటని ప్రశ్నించారు?
- కూటమి నేతలు తనపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని అయితే ఈ కేసులకు, బెదిరింపులకు తాము భయపడే రకం కాదని తేల్చిచెప్పారు.

తాడేపల్లి: కేంద్రమంత్రి పెమ్మసాని తనపై కుట్రలు చేస్తున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. లిక్కర్ కేసులో తనను ఇరికించాలని చుస్తున్నారని అసలు మిగతా 2లో

## దుగరాజపట్నంలో భారీ షిప్‌యార్డ్..

# రూ.15 వేల కోట్ల పెట్టుబడి!


### పోర్టు ఇన్‌ఫ్రా ఎకో సిస్టమ్‌గా ఆంధ్రప్రదేశ్

- దశాబ్దాల నిరీక్షణకు తెర.. విశాఖలో 28,445 కుటుంబాలకు ఇంటి పట్టాలు
- దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్
- ఎండీఎల్‌తో ఏపీ ప్రభుత్వ ఎంవోయూ
- ఐదేళ్లలో రూ.15 వేల కోట్ల పెట్టుబడి
- 45 వేల మందికి ఉపాధి అవకాశాలు
- ఏటా 12 లక్షల గ్రాస్ టన్నుల సామర్థ్యం
- సెప్టెంబర్ 19న పట్టాల పంపిణీ
- 11 మండలాల్లో భూముల క్రమబద్ధీకరణ
- 19.33 లక్షల చదరపు గజాల స్థలాలు
- పట్టాతో కుటుంబాలకు ఆస్తి భద్రతన్న చంద్రబాబు
- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పంపిణీ



ఆంధ్రప్రదేశ్‌లో షిప్‌బిల్డింగ్ రంగానికి భారీ ఊతం లభించనుంది. దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏర్పాటు చేసేందుకు 'మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్' (ఎండీఎల్)తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సచివాలయంలో ఎండీఎల్, 'నేషనల్ షిప్‌బిల్డింగ్ అండ్ హెవీ ఇండస్ట్రీస్ పార్క్-ఏపీ' (ఎన్ఎస్‌హెచ్ఐపీ-ఏపీ) మిగతా 2లో

## నంది నాటకోత్సవాలకు రెండ్రోజుల్లో నోటిఫికేషన్



- నంది నాటకోత్సవాలకు సంబంధించి మరో రెండు రోజుల్లో నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రఫీ, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు.
- వచ్చే ఏడాదిలో నంది అవార్డులు అందజేస్తామని చెప్పారు. నంది అవార్డులు ఇవ్వడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇప్పటికే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని వెల్లడించారు.

అమరావతి: నంది నాటకోత్సవాలకు సంబంధించి మరో రెండు రోజుల్లో నోటిఫికేషన్ విడుదల చేస్తామని మిగతా 2లో

# దానం నాగేందర్‌పై అనర్హత వేటు

గతంలో దానం నాగేందర్ అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ అసెంబ్లీ స్పీకర్ ఇచ్చిన నిర్ణయాన్ని హైకోర్టు తోసిపుచ్చింది.తీర్పు వెలువడిన వెంటనే దానం నాగేందర్ తరపు న్యాయవాదులు కోర్టును అభ్యర్థించారు. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు తమకు అవకాశం ఇవ్వాలని, అలోపు కనీసం ఒక గంట సమయం పాటు ఈ తీర్పును సస్పెండ్ చేస్తూ స్టే ఇవ్వాలని కోరారు. అయితే, దానం నాగేందర్ న్యాయవాదుల విజ్ఞప్తిని హైకోర్టు తేల్చిచెప్పి తిరస్కరించింది. ఎలాంటి స్టే ఇచ్చేందుకు సుముఖత చూపలేదు.ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం దానం నాగేందర్‌పై వేటు పడటంతో ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక తప్పదని పిటిషనర్ల తరపు, బీఆర్ఎస్ న్యాయవాదులు స్పష్టం చేస్తున్నారు. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ నిబంధనల ప్రకారం స్పష్టమైన ఉల్లంఘన జరిగిందని, ఈ తీర్పుపై దానం నాగేందర్ సుప్రీంకోర్టుకు వెళ్లినా ఆయనకు ఎలాంటి ఉపశమనం లభించే అవకాశం లేదని వారు అభిప్రాయపడుతున్నారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ విజయం సాధించారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరడమే కాకుండా 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేశారు. ఒక పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మరొక పార్టీ బి-ఫామ్‌పై పోటీ చేయడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్, బిజెపి నాయకులు స్పీకర్‌తో పాటు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుదీర్ఘ విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేస్తూ తుది తీర్పు వెలువరించింది.ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు తెలంగాణ హైకోర్టులో బిగ్ షాక్ తగిలింది. ఆయనను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటిస్తూ హైకోర్టు శుక్రవారం సంచలన తీర్పును వెలువరించింది. 2024 ఏప్రిల్ 23వ తేదీ నుండి అమలులోకి వచ్చేలా ఆయన ఎమ్మెల్యే పదవికి అనర్హుడని న్యాయస్థానం స్పష్టం చేసింది. గతంలో దానం నాగేందర్ అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ అసెంబ్లీ స్పీకర్ ఇచ్చిన నిర్ణయాన్ని హైకోర్టు తోసిపుచ్చింది.ఖైరతాబాద్ నియోజవర్గం ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై హైకోర్టు అనర్హత వేటు వేసిన నేపథ్యంలో బీఆర్ఎస్-బీజేపీలు అప్పుడే అక్కడ జరగబోయే ఉప ఎన్నికలపై దృష్టి సారించాయి. దానం నాగేందర్ అనర్హత వేటు పడిన తదుపరి నిమిషంలోనే ఇరు పార్టీల నేతలు ఆ నియోజకవర్గం గెలుపు పల్లవి అందుకున్నారు

## రాయలసీమ పౌరుషం ఏమిటో చూపిస్తాం: విజయసాయిరెడ్డి

నూతన ప్రాంతీయ రాజకీయ పార్టీ రాబోతోందని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వెల్లడించారు. అనంతపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, టీడీపీ, వైసీపీ రెండూ కుటుంబ రాజకీయాలకే ప్రాధాన్యమిచ్చాయని... అసలైన రాయలసీమ పౌరుషాన్ని, ప్రాంతీయ సంక్షేమాన్ని కాపాడే బాధ్యతను తమ నూతన పార్టీ తీసుకుంటుందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులవుతున్నా రెడ్డి కార్పొరేషన్‌ను ఎందుకు పునరుద్ధరించలేదని ఆయన నిలదీశారు. రాష్ట్ర విభజన అనంతరం సీమ ప్రాంతానికే చెందిన నాయకులు ముఖ్యమంత్రులుగా పనిచేసినప్పటికీ, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేశారని దుయ్యబట్టారు. చంద్రబాబు, జగన్ కుటుంబాలు కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయం చేస్తూ, సీమ నుంచి ప్రజల వలసలకు ప్రధాన కారణమయ్యారని ఆరోపించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే యువత భాగస్వామ్యంతో సీమను తిరిగి 'రతనాల సీమ'గా మారుస్తామని... అన్ని కులాలు, మతాల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని అన్నారు.

## ప్రజాస్వామ్య విలువలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

మండల పరిషత్ సభ్యులను అభినందిస్తూ, ఐదేళ్ల పదవీకాలంలో ప్రజలకు అందించిన సేవలను ప్రశంసించారు.ప్రజాస్వామ్యంలో పదవులు ఎవరికీ శాశ్వతం కావని మంత్రి స్పష్టం చేశారు. రాజ్యాంగం నిర్దేశించిన కాలపరిమితి పూర్తయిన తర్వాత ప్రతి ఒక్కరూ పదవుల నుంచి వైదొలగాల్సిందేనని అన్నారు. గతంలో తాము కూడా పదవీకాలం పూర్తయిన తర్వాత ఎలాంటి అసంతృప్తికి తావులేకుండా బాధ్యతల నుంచి వైదొలిగిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు.రాజకీయం కంటే రాజ్యాంగానికి, ప్రజాస్వామ్య విలువలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వ విధానమని మంత్రి తెలిపారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక సంస్థలను రద్దు చేసి తమకు అనుకూలంగా వ్యవహరించే అవకాశం ఉన్నప్పటికీ, అటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలను గౌరవిస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. ప్రజాస్వామ్య సంస్థలకు గౌరవం ఇవ్వడం, రాజ్యాంగ విలువలను కాపాడడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.ఆత్మకూరు మండలంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి సమీక్షించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యత, భూగర్భ జలాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల సాగులో మార్పులు చేసుకోవాలని సూచించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి సాగును తగ్గించి మెట్ట పైర్లు, ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించడం ద్వారా రైతులకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, సాగునీటి సంబంధిత సహకారం అందించేందుకు వ్యవసాయ, ఉద్యానవన, ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.నియోజకవర్గంలో రహదారులు, వంతెనలు, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ఆత్మకూరు రూరల్ పరిధిలో నాలుగు లైన్ల బైపాస్ రహదారి పనులకు సుమారు రూ.6.50 కోట్ల నిధులు మంజూరు కాగా, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, సుందరీకరణ పనులతో కలిపి మొత్తం సుమారు రూ.9 కోట్లతో పనులు చేపడుతున్నట్లు చెప్పారు.నాగులుపాడు రోడ్డు జంక్షన్ నుంచి నరసాపురం మీదుగా వాసిలి రోడ్డు జంక్షన్‌ను కలిపే రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.సంగం మండలం వీర్లగుడిపాడు పరిధిలో బ్రిడ్జి నిర్మాణానికి సుమారు రూ.25 కోట్ల నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు.

## వేల కోట్ల విలువైన భూములను ఆక్రమిస్తున్నారని పరస్పరం బట్టబయలు చేసుకుంటున్నారు.

మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కేసీఆర్ పదేపదే నిజాంను మంచి పరిపాలకుడని, గొప్ప పనులు చేశాడని కీర్తిస్తే మొన్న అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి సైతం నిజాం చాలా గొప్ప మనిషంటూ పొగడ్తలతో ముంచెత్తడం ఈ రెండు పార్టీల వక్ర వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. నాడు నిజాం పాలనలో పల్లెల్లో కనీసం ఆడబిడ్డలు బతుకమ్మను కూడా ఆడుకోలేని పరిస్థితులు ఉండేవని గుర్తు చేశారు. జలియన్ వాలాబాగ్ తరహాలో పరకాల, జోడేఘాట్, గుండ్రాంపల్లి, వెయ్యి ఊడల మర్రి (నిర్మల్) వంటి అనేక ప్రాంతాల్లో ప్రజలను విచక్షణా రహితంగా కాల్చి చంపిన రక్త చరిత్ర నిజాం సర్కారుదని అన్నారు. అలాంటి క్రూరమైన నిజాంను నేడు ప్రజాస్వామ్య పాలనలో ఇద్దరు ముఖ్యమంత్రులు ఆదర్శంగా తీసుకుంటున్నారంటే అంతకంటే దారుణం మరొకటి ఉండదని మండిపడ్డారు. నాటి నిజాం ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడిగా ఉండేవాడని, ఆయన తరహాలోనే తాము కూడా దేశంలోనే అత్యంత ధనికులుగా మారాలన్న దురాశతోనే కేసీఆర్, రేవంత్ రెడ్డిలు ప్రజాధనాన్ని, భూములను విచ్చలవిడిగా దోచుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ నిజాం సొమ్మును, పేదల భూములను దోచుకున్నారని, దాదాపు 500 ఎకరాల విలువైన భూములను కొల్లగొట్టారని స్వయంగా అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డే వెల్లడించారని రామచందర్ రావు ప్రస్తావించారు. అదే సమయంలో రేవంత్ రెడ్డి, ఆయన మంత్రులు సైతం 22-ఏ (నిషేధిత జాబితా) ముసుగులో ప్రైవేటు భూములను కబ్జా చేస్తూ భారీ భూకుంభకోణాలకు పాల్పడుతున్నారనేది బహిరంగ వాస్తవమని ఆరోపించారు. ఒకరు నిజాం భూములను, పేదల ఆస్తులను కాజేశారని మరొకరు చెబుతుంటే ఇంకొకరు 22-ఏ నిబంధనలను అడ్డం పెట్టుకుని వేల కోట్ల విలువైన భూములను ఆక్రమిస్తున్నారని పరస్పరం బట్టబయలు చేసుకుంటున్నారన్నారు.

## లిక్కర్ కేసులో ఇరికించాలని చూస్తున్నారు

లిక్కర్ కేసుతో తనకు సంబంధం ఏంటని ప్రశ్నించారు? కూటమి నేతలు తనపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని అయితే ఈ కేసులకు, బెదిరింపులకు తాము భయపడే రకం కాదని తేల్చిచెప్పారు. తాడేపల్లిలో ఈరోజు ( శుక్రవారం) ఆయన మీడియాతో మాట్లాడారుమాజీమంత్రి అంబటి రాంబాబుపై కూటమి ప్రభుత్వ కక్షసాధింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఆయనపై మరో కేసు మోపేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర పన్నింది. తాజాగా ఆయనకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు నోటీసులు జారీ చేశారు.ఈనెల 11వ తేదీనే విచారణకు హాజరు కావాలంటూ అంబటి రాంబాబుకు నోటీసులు జారీ చేసినట్లు ఈడీ అధికారులు తెలిపారు. అయితే, అంబటి రాంబాబు మాత్రం ఈడీ నుంచి తనకు ఎలాంటి నోటీసులు రాలేదని తెలిపారు. తాము ఫోన్ ద్వారా ఆయనకు సమాచారం అందించామని, ఈ వ్యవహారంలో అంబటి రాంబాబు నేరుగా తమ కార్యాలయానికి వచ్చి విచారణకు హాజరు కావాల్సి ఉంటుందని అన్నారు. ఈడీ విచారణకు సంబంధించి తదుపరి పరిణామాలు ఎలా ఉండబోతున్నాయనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## నంది నాటకోత్సవాలకు రెండ్రోజుల్లో నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రఫీ, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. వచ్చే ఏడాదిలో నంది అవార్డులు అందజేస్తామని చెప్పారు. నంది అవార్డులు ఇవ్వడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇప్పటికే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని వెల్లడించారు. కందుకూరి వీరేశలింగం జయంతి రోజున నాటక రంగ దినోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు.నంది నాటకోత్సవాలు జరిగే సమయంలోనే అవార్డులు కూడా అందజేస్తామని మంత్రి తెలిపారు. ఏపీ, తెలంగాణ సంయుక్తంగా అవార్డులు ఇవ్వాలని భావించినప్పటికీ.. రెండు రాష్ట్రాల్లో అవార్డుల తేదీలు వేర్వేరుగా ఉండటంతో అది సాధ్యం కావడం లేదని మంత్రి వివరించారు. ఇతర రాష్ట్రాల్లోని తెలుగు నాటకాలకు కూడా అవకాశం కల్పిస్తామన్నారు. అన్ని జిల్లాల నుంచి ప్రాతినిధ్యం ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. త్వరలోనే అవార్డుల కమిటీని ఏర్పాటు చేస్తామని కందుల దుర్గేశ్ వెల్లడించారురాష్ట్రంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నంది అవార్డుల ప్రదానోత్సవంపై మంత్రి కందుల దుర్గేశ్ కీలక ప్రకటన చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా నిలిచిపోయిన ఈ అవార్డుల పంపిణీకి రంగం సిద్ధమవుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. వచ్చే సంవత్సరంలోనే అధికారికంగా నంది అవార్డులను అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబుసైతం దీనికి అంగీకారం తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవార్డులను నంది నాటకోత్సవాలు జరిగే సమయంలోనే అందించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం(వశ్రీఖఅస్తుఖు +శీజవతీఅఎవత్)తో కలిసి ఉమ్మడిగా ఈ అవార్డులను ఇవ్వడం సాధ్యం కాదని, ఏపీ సొంతంగానే ఈ వేడుకను నిర్వహిస్తుందని స్పష్టం చేశారు.

# 22ఏ పై ప్రభుత్వం కీలక నిర్ణయం.. హైలెవల్ కమిటీ ఏర్పాటు

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, గ్లోబల్ కంపెనీలు, అత్యాధునిక పరిశోధనలకు తాము ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఇండస్ట్రీ -- అకాడెమియా భాగస్వామ్యాలతో గ్లోబల్ టాలెంట్‌కు వేదికగా తెలంగాణ మారతుందని వివరించారు. ప్రపంచం వచ్చి నేర్చుకునే.. ఇన్నోవేట్ చేసే.. ఇన్వెస్ట్ చేసే రాష్ట్రంగా తెలంగాణ మారుతుందని తెలిపారు. 2034 నాటికి వి1 ట్రిలియన్.. 2047 నాటికి వి3 ట్రిలియన్ సాధించడం తెలంగాణ టార్గెట్ అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణను గ్లోబల్ నాలెడ్జ్, ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కేవలం పెట్టుబడులు, వ్యాపారాలకే కాకుండా భవిష్యత్తును తీర్చిదిద్దే మేధస్సు, నైపుణ్యాలకు హైదరాబాద్ కేంద్రంగా మారుతోందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా కీలక విషయాలను ప్రజలతో షేర్ చేసుకున్నారు.

యూకే వర్సిటీల ప్రతినిధి బృందంతో భేటీ

ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో యూకేకి చెందిన ప్రముఖ బిజినెస్ స్కూల్స్, విశ్వవిద్యాలయాల ప్రతినిధి బృందంతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్, రీసెర్చ్, గ్లోబల్ స్కిల్స్ రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత లోతుగా విస్తరించడంపై చర్చించారు. పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య సహకారాన్ని పెంపొందించే దిశగా ఈ భేటీ జరిగిందని తెలిపారు. ఇక హైదరాబాద్ వేదికగా అంతర్జాతీయ స్థాయి విద్యను అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు వేగవంతమయ్యాయి. రాబోయే డిసెంబర్ నుంచి హైదరాబాద్‌లో హార్వర్డ్ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. దీంతో పాటు ఎంఐటీ , లండన్ విశ్వవిద్యాలయం, వర్జీనియా టెక్, నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీలతోనూ తాము కలిసి కొనసాగుతున్నట్లుగా సీఎం వెల్లడించారు.

'భారత్ ఫ్యూచర్ సిటీ' టార్గెట్స్..

ప్రభుత్వ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా భారత్ ఫ్యూచర్ సిటీ రూపకల్పన జరుగుతోంది. ఇందులో ప్రపంచ స్థాయి ఎడ్యుకేషన్ హబ్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, గ్లోబల్ కంపెనీలు, అత్యాధునిక పరిశోధన కేంద్రాలు రానున్నాయి. భవిష్యత్తుకు అవసరమైన టాలెంట్‌ను ఇక్కడే తీర్చిదిద్దడమే తమ ఉద్దేశమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణను ప్రపంచం నేర్చుకోవడానికి, నూతన ఆవిష్కరణలు చేయడానికి, పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే వేదికగా మార్చడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యాలను సాధించడమే తమ టార్గెట్ అని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

తెలంగాణలో సెక్షన్ 22-ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాకు సంబంధించి భూ యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పెండింగ్ విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కరించేందుకు హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది. దీనిపై ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.ముగ్గురు ఉన్నతాధికారులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్‌ను కమిటీ ఛైర్మన్‌గా నియమించారు. లా సెక్రటరీ పాపిరెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా ఉంటారు.22-ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న అంశాలను కమిటీ సమగ్రంగా పరిశీలించనుంది. భూ యజమానులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమస్యలు, వారి విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కారానికి అవసరమైన కార్యాచరణను రూపొందించనుంది.ఏళ్లుగా నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో వాటి క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ల విషయంలో పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీపై భూ యజమానుల్లో ఆశలు నెలకొన్నాయి. సమస్యలను వేగంగా పరిశీలించి పరిష్కారం చూపే దిశగా కమిటీ పనిచేయనుంది.రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించగా, తాజాగా ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలకు పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. రెవెన్యూ, న్యాయ, రిజిస్ట్రేషన్ సంబంధిత అంశాలను పరిశీలించి 22ఏ సమస్యలను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరించడమే కమిటీ ప్రధాన ఉద్దేశం.

ముగ్గురు అధికారులతో కమిటీ

22ఏ భూముల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కమిటీకి సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్ ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు.

# దుగరాజపట్నంలో భారీ షిప్‌యార్డ్.. రూ.15 వేల కోట్ల పెట్టుబడి!

మధ్య ఎంవోయూ జరిగింది.వచ్చే ఐదేళ్లలో ఈ ప్రాజెక్టుపై ఎండీఎల్ సుమారు రూ.15 వేల కోట్లు పెట్టుబడి పెట్టనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 45 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. షిప్‌బిల్డింగ్‌తో పాటు మెరైన్ ఇంజినీరింగ్, లాజిస్టిక్స్, సర్వీసులు, అనుబంధ పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉంది.ప్రతిపాదిత షిప్‌యార్డ్ ఏటా 12 లక్షల గ్రాస్ టన్నుల నౌకల నిర్మాణ సామర్థ్యంతో ఏర్పాటు కానుంది. ట్యాంకర్లు, బల్క్ క్యారియర్లు, కంటైనర్ నౌకలు, ఎల్ఎన్‌జీ క్యారియర్లు, భారీ ప్రత్యేక నౌకలను ఇక్కడ నిర్మించేలా ప్రణాళిక రూపొందించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్‌లో సామర్థ్యాన్ని మరింత పెంచుకునే అవకాశం ఉంటుంది.దుగరాజపట్నంలో షిప్‌బిల్డింగ్-కమ్-పోర్ట్ క్లస్టర్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. టెక్నో-ఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్ట్ ప్రకారం షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ యార్డ్‌కు సుమారు రూ.29,254 కోట్లు, పోర్టు అభివృద్ధికి రూ.9,513 కోట్ల వ్యయం అవుతుందని అంచనా.దశాబ్దాలుగా సొంత ఇంటిపై హక్కు కోసం ఎదురుచూస్తున్న వేలాది కుటుంబాలకు పట్టాలు అందించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సెప్టెంబర్ 19న విశాఖపట్నంలో జరిగే కార్యక్రమంలో 28,445 కుటుంబాలకు ఇంటి పట్టాలు అందించనున్నట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని ఏళ్లుగా నివసిస్తున్న పేద కుటుంబాలకు ఆయా స్థలాలను క్రమబద్ధీకరించి పూర్తి హక్కులు కల్పిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. 11 మండలాల పరిధిలో 19,33,853 చదరపు గజాల స్థలాలను క్రమబద్ధీకరిస్తున్నట్లు పేర్కొన్నారు.ఇది కేవలం పట్టాల పంపిణీ కార్యక్రమం కాదని.. ఇళ్లపై కుటుంబాలకు చట్టబద్ధమైన హక్కు కల్పించే కీలక ఘట్టమని చంద్రబాబు అన్నారు. పట్టా ద్వారా కుటుంబాలకు ఆస్తి, భవిష్యత్తుకు భద్రత, పిల్లలకు వారసత్వ హక్కు లభిస్తాయని పేర్కొన్నారు.ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణతో ఏళ్లుగా హక్కుల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలకు ఊరట లభించనుంది. సెప్టెంబర్ 19న విశాఖలో చంద్రబాబు లబ్ధిదారులకు పట్టాలు, కన్వేయన్స్ డీడ్లు అందించనున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు. విశాఖను ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేస్తూనే సామాన్య కుటుంబాలకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు.మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అత్యాధునిక హంగులతో నెల్లూరు జిల్లా దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్‌ను ఏర్పాటుకు ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. సీఎం చంద్రబాబు సమక్షంలో మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్‌తో అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ. 15,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. తద్వారా ఏటా దాదాపు 12 లక్షల టన్నుల భారీ నౌకలను నిర్మించే అద్భుతమైన సామర్థ్యం సమకూరనుంది. నౌకల తయారీ మాత్రమే కాకుండా, ఈ ప్రాంతంలో సమగ్ర పోర్ట్ క్లస్టర్‌ను అభివృద్ధి చేయడానికి కూడా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు భారీ ఎత్తున ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 45,000 మందికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రణాళికను అమలు చేస్తోంది. ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నౌకా నిర్మాణ హబ్‌గా అవతరించనుంది. దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను కీలకమైన హార్డ్‌వేర్ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దడంతో పాటు... తీర ప్రాంతం పొడవునా పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేసేలా చూడాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన 21వ స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశమైంది. మొత్తం 28 పారిశ్రామిక ప్రతిపాదనలకు సంబంధించి రూ.22,177.84 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుల ద్వారా 19,739 మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. ఇంధన రంగం, ఐటీ కమ్యూనికేషన్, ఫుడ్ ప్రాసెసింగ్, తయారీ, పర్యాటక రంగాలకు చెందిన వివిధ ప్రతిపాదనలపై చర్చించి ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఏపీని దేశంలోనే ప్రముఖ హార్డ్‌వేర్ తయారీ రాష్ట్రంగా అభివృద్ధి చేయాలని సమావేశంలో సీఎం స్పష్టం చేశారు. సెమీ కండక్టర్లు, చిప్ తయారీ, రోబోటిక్స్ తదితర ఆధునిక సాంకేతిక రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కొప్పర్తి, తిరుపతి, లేపాక్షి వంటి ఎలక్ట్రానిక్స్ హబ్‌లలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కేవలం ఎలక్ట్రానిక్స్ తయారీతో ఆగకుండా పరిశోధన, డిజైన్ల రూపకల్పన మాన్యుఫ్యాక్చరింగ్‌తో పూర్తి స్థాయి ఎకోసిస్టమ్ ఏర్పాటు చేయాలని అన్నారు. సోలార్ ప్యానళ్ల తయారీతో పాటు వాటికి అవసరమైన అనుబంధ పరిశ్రమలు, సాంకేతికత, నైపుణ్యాలు, మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. క్వాంటమ్ టెక్నాలజీ, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక రంగాల్లో పరిశోధన, తయారీ సంస్థలు వేగంగా ఏర్పాటయ్యేలా చూడాలని అధికారులకు సీఎం సూచించారు. డ్రోన్, స్పేస్ సిటీల సమీపంలో ఆయా రంగాలకు అనుబంధంగా ఉండే క్లస్టర్ పరిశ్రమలు ఏర్పడేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సీఎం చెప్పారు. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ తయారీ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేసేందుకు తైవాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా తెలిపారు. పెట్టుబడులకు ఆమోదం తెలిపిన తర్వాత ప్రాజెక్టులు కేవలం త్వరితగతిన ఉత్పత్తి ప్రారంభించేలా పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. ప్రతి ప్రాజెక్టుకు 6 నెలల గడువు విధించి, ఆ వ్యవధిలోగా పనులు ప్రారంభమయ్యేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని పోర్టుల వద్ద ఉన్న భూమిని వాణిజ్యపరంగా సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు.

# మిగతా ఫిరాయింపుదారులకు ఇదే గతి పడుతుంది

గతంలో బీఆర్ఎస్, బిజెపి దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేస్తూ అసెంబ్లీ స్పీకర్ ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు తోసిపుచ్చింది. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ నిబంధనల ప్రకారం, స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వాన్ని వదులుకున్నందుకు దానం నాగేందర్‌ను 2024 ఏప్రిల్ 23వ తేదీ నుండి అమలులోకి వచ్చేలా ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తున్నట్లు హైకోర్టు తీర్పు ఇచ్చింది. పిటిషన్లను తిరస్కరిస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయం చట్టబద్ధమైనది కాదని కోర్టు స్పష్టం చేసింది.పార్టీ మారిన ఇతర ఎమ్మెల్యేలపై కూడా త్వరలోనే ఇలాంటి నిర్ణయాలే వెలువడతాయని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగాన్ని, ప్రజా తీర్పును కాలరాసే చర్యలకు కోర్టుల ద్వారా తగిన బుద్ధి చెప్పడం ఖాయమని తెలిపారు . సత్యమేవ జయతే' అని ఎక్స్‌లో ట్వీట్ చేసిన కేటీఆర్.. రాబోయే రోజుల్లో ఇతర పార్టీ ఫిరాయింపుదారులందరికీ కూడా ఇదే విధమైన షాక్ తప్పదని స్పష్టం చేశారు.ఖైరతాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన దానం నాగేందర్‌ను తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు ద్వారా అనర్హుడిగా ప్రకటించింది. ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఆయన ఎమ్మెల్యే పదవిని రద్దు చేస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. గతంలో బీఆర్ఎస్, బిజెపి దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేస్తూ అసెంబ్లీ స్పీకర్ ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు తోసిపుచ్చింది.దానం నాగేందర్ అనర్హత వేటుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. సత్యమేవ జయతే అంటూ ట్వీట్ చేశారు. మిగతా ఫిరాయింపుదారులకు ఇదే గతి పడుతుందన్నారు. కాగా కొద్దిసేపటి క్రితం దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌పై హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ అంశంలో శాసనసభ స్పీకర్ ఇచ్చిన తీర్పును కొట్టిపడేసింది.అయితే సుప్రీంకోర్టుకు వెళ్లడానికి సమయం ఇవ్వాలని దానం నాగేందర్ హైకోర్టును అభ్యర్థించగా కోర్టు తిరస్కరించింది. వెంటనే తీర్పు కాపీని స్పీకర్, ఈసీకి పంపాలని ఆదేశించింది.

స్పీకర్ క్లీన్‌చిట్.. హైకోర్టులో సవాల్

ప్రతిపక్ష నేతల ఫిర్యాదులపై విచారణ చేపట్టిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఈ ఏడాది మార్చి 11న సంచలన నిర్ణయం తీసుకున్నారు. దానం నాగేందర్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడినట్లు ఎలాంటి ఆధారాలు లేవంటూ ఆయనకు క్లీన్‌చిట్ ఇస్తూ అనర్హత పిటిషన్లను కొట్టివేశారు.స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పలు దఫాలుగా ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు ఇవాళ తుది తీర్పు వెలువరించింది. పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం కింద స్పీకర్ తీసుకున్న నిర్ణయం చెల్లదని తేల్చిచెప్పిన న్యాయస్థానం.. దానం నాగేందర్ ఎంపీగా పోటీచేసిన తేదీ నుంచే ఆయనపై అనర్హత వేటు వేస్తున్నట్లు ప్రకటించింది. హైకోర్టు తీర్పుతో ఇతర ఫిరాయింపు ఎమ్మెల్యేల్లోనా టెన్షన్ వాతావరణం నెలకొంది.

# పులిచింతల ఎగువ, దిగువన తెలంగాణ లిఫ్ట్‌లు కడుతున్నా నోరెత్తని బాబు

సీఎం చంద్రబాబు.. వచ్చే పరిస్థితిని ఎదుర్కోవడంలో మాత్రం ఎలాంటి కార్యాచరణ చేపట్టలేదంటూ ఆక్షేపించారు. వర్షపాతం లోటు స్పష్టంగా కనిపిస్తున్నా డ్రామాలు ఆడారని ధ్వజమెత్తారు. స్విచ్‌లు నొక్కడం, లాకులు ఎత్తడం, ఫొటోలకు పోజులివ్వడం మాత్రమే చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం మాటలు నమ్మి సాగులోకి దిగిన రైతులు ఇప్పుడు తీవ్ర కరువు పరిస్థితుల్లో నిండా మునిగారని, ప్రతి ఎకరాకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు పుణ్యాన రైతులకు అన్నీ కష్టాలేనని.. ఉచిత పంటల బీమా రక్షణ లేకుండా పోయిందని నిప్పులు చెరిగారు. శ్రీశైలం నుంచి రాయలసీమకు సకాలంలో నీళ్లు ఇవ్వలేదని.. విద్యుత్ ఉత్పత్తి కోసం నీటిని వదిలేశారని.. పులిచింతల ఎగువ, దిగువన తెలంగాణ ఎడాపెడా లిఫ్ట్‌ల నిర్మాణం చేపట్టినా చంద్రబాబు నోరు మెదపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్, జూలై, ఆగస్టులో వరుసగా మూడు నెలలు వర్షపాతం లోటు స్పష్టంగా కనిపిస్తున్నా ప్రభుత్వం స్పందించ లేదంటూ వైఎస్ జగన్ తప్పుబట్టారు. కరువు మండలాలు ఇంకా ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. కర్ణాటక చాలా ముందుగానే ఆ పని చేసిందని గుర్తు చేశారు. కరువు ముంచుకొస్తున్నా ప్రత్యామ్నాయ విత్తనాలు సిద్ధం చేయలేదని, పశుగ్రాసాన్ని జిల్లాలకు పంపలేదని, కనీసం ఉపాధి హామీ అదనపు పనిదినాలు కూడా కోరలేదంటూ దుయ్యబట్టారు. రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర కరువు, ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేని పరిస్థితిపై పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లు, అన్ని జిల్లాల అధ్యక్షులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని అక్కడి పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఏమన్నారంటే..రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర కరువు పరిస్థితులు గమనిస్తే ఖరీఫ్ ప్రారంభం నుంచి ఇవాళ్టి (సెప్టెంబర్ 16) వరకు దాదాపు 51 శాతం పైచిలుకు లోటు వర్షపాతం కనిపిస్తోంది. 28 జిల్లాలకు గాను 28 జిల్లాలూ ఈరోజు వర్షపాతం లోటులోనే ఉన్నాయి. 688 మండలాలకు గాను దాదాపు 628 మండలాలు వర్షాభావ పరిస్థితుల్లో ఉంటే, తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు సుమారు 332 మండలాల్లో కనిపిస్తున్నాయి. అంటే దాని అర్థం 51 శాతం పైచిలుకు వర్షపాతం లోటు ఉన్న పరిస్థితి. అన్నమయ్య జిల్లా--75%, సత్యసాయి జిల్లా--66%, ప్రకాశం జిల్లా--65%, చిత్తూరు జిల్లా--58.5%, వైఎస్సార్ కడప జిల్లా--57%, తూర్పు గోదావరి జిల్లా --57%, మార్కాపురం జిల్లా --56%, నంద్యాల జిల్లా--56%, విశాఖపట్నం జిల్లా--54%, అనంతపురం జిల్లా--51%, కర్నూలు జిల్లాలో 50% పైచిలుకు. ఇంత తీవ్రమైన లోటు వర్షపాతం రాష్ట్రం అంతటా కనిపిస్తోంది.ఇలాంటి పరిస్థితి వస్తుందని ముందుగా తెలియనిది కాదు. రాష్ట్రంలో ఎల్‌నినో తీవ్ర ప్రభావం చూపనుందని, ఈ ఏడాది ఫిబ్రవరి 4వ తారీఖున సీఎం చంద్రబాబే స్వయంగా చెప్పారు. ఆ విషయం చెప్పిన ఈ పెద్దమనిషి ఆ తర్వాత ఏం చేశాడు? అన్నది గమనిస్తే కనిపించేది పెద్ద సున్నా. ఈ మనిషి కార్యాచరణకు వచ్చేసరికి చేసింది ఏమీ లేదు. అంతా సున్నా.. సున్నా. అందుకనే ఇది 'మ్యాన్ మేడ్ కరువు'. ముఖ్యమంత్రి అనే వ్యక్తి స్పందించాల్సిన రీతిలో స్పందించకపోవడం వల్ల జరిగిన నష్టం ఎంత తీవ్రంగా ఉంటుంది అన్నదానికి ఇది ఒక ఉదాహరణ. మూడేళ్లపాటు సెటిల్మెంట్లు చేసుకొని ఇప్పుడు రెగ్యులరైజ్ చేసుకుంటున్నారన్న ఆయన రేవంత్ రెడ్డి ప్రతి స్కీమ్ వెనక ఒక పెద్ద స్కాం ఉంటుందని ఆరోపించారు.ఆయన మాట్లాడుతూ.."భూభారతి పేరుతో భూ హారతి చేస్తున్నారు. 30% కమిషన్లు తీసుకున్న తర్వాత నిషేధిత జాబితాల నుంచి భూములను తొలగిస్తున్నారు.

# లోకేశ్ ప్రత్యేక చొరవ... ఏపీకి ఐటీ, క్వాంటం కంపెనీల క్యూ..

ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవ, నిరంతర కృషితో రాష్ట్రానికి దిగ్గజ ఐటీ, ఫ్యూచర్ టెక్నాలజీ కంపెనీలు భారీ ఎత్తున తరలివస్తున్నాయి. శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశం ఇందుకు నిదర్శనంగా నిలిచింది. ఈ భేటీలో రూ.526.25 కోట్ల పెట్టుబడులతో 8,896 ఉద్యోగాలు కల్పించే 10 కీలక ఐటీ ప్రాజెక్టులకు, అలాగే క్వాంటం టెక్నాలజీ రంగంలో సంచలనం సృష్టించగల పలు ప్రాజెక్టులకు బోర్డు ఆమోదముద్ర వేసింది.

విశాఖకు ఐటీ కళ.. అమరావతిలో క్వాంటం విప్లవం

ఐటీ మంత్రిగా నారా లోకేశ్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి పెట్టుబడుల ఆకర్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయన చొరవతో విశాఖపట్నం మరోసారి ఐటీ కార్యకలాపాలకు ప్రధాన కేంద్రంగా మారుతోంది. తాజాగా జరిగిన ఎస్ఐపీబీ భేటీలో అంతర్జాతీయ దిగ్గజ సంస్థ డెలాయిట్, విశాఖలో రూ.43.75 కోట్ల పెట్టుబడితో 2,500 సీట్ల సామర్థ్యంతో అత్యాధునిక ఆపరేషన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ఆమోదం లభించింది. అదేవిధంగా, ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ ముత్తూట్ ఫిన్‌కార్ప్ రూ.100 కోట్ల పెట్టుబడితో వైజాగ్‌లో "ఇంటిగ్రేటెడ్ హబ్ ఏఐ ఉ టెక్ ట్రైనింగ్ సెంటర్"ను నెలకొల్పనుంది. ఈ కేంద్రం ద్వారా 2,400 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.మరోవైపు, రాజధాని అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కీలక అడుగులు వేసింది. ఇందులో భాగంగా సృష్టి క్వాంటం ప్రైవేట్ లిమిటెడ్ రూ.2,700 కోట్ల భారీ పెట్టుబడితో క్వాంటం కంప్యూటింగ్ హార్డ్‌వేర్, నానోఫ్యాబ్రికేషన్ తయారీ సంస్థను ఏర్పాటు చేయనుంది. ఈ ఒక్క ప్రాజెక్టుతోనే దాదాపు 3,000 ఉద్యోగాలు రానున్నాయి. వీటితో పాటు క్వాంటం కోడాన్, అరోహాక్ టెక్నాలజీస్, ట్రైక్వాంటా లాబ్స్, ఫోటాన్‌కోర్ సిస్టమ్స్, వెరిడేటా హెల్త్ వంటి సంస్థలు కూడా అమరావతిలో తమ కార్యకలాపాలు ప్రారంభించనున్నాయి. ఈ కంపెనీల రాకతో క్వాంటం ఏఐ, డ్రగ్ డిస్కవరీ, ఫోటోనిక్స్ క్వాంటం రీసెర్చ్ వంటి అత్యాధునిక రంగాల్లో రాష్ట్ర యువతకు ఉజ్వల అవకాశాలు లభించనున్నాయి.

అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ నిర్ణయాలు స్పష్టం చేస్తున్నాయి. కడప జిల్లాలో ఏఐఎల్ డిక్సన్ టెక్నాలజీస్ సంస్థ రూ.70 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న యూనిట్‌కు ప్రోత్సాహకాల గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# జియో దివాళి ధమాకా




టెలికం దిగ్గజం జియో..దివాళి ధమాకా ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన చౌకైన 4జీ ఫీచర్ ఫోన్‌ను రూ.699కి తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. 4జీ నెట్‌వర్క్ పరిధిలోకి మరింత మంది యూజర్లను తీసుకురావాలనే ఉద్దేశంతో ఇటీవల విడుదల చేసిన ఫీచర్ ఫోన్లను దీపావళి పండుగను దృష్టిలో పెట్టుకొని భారీగా తగ్గించినట్లు పేర్కొంది. స్వల్ప కాలం మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉండనున్నదని పేర్కొంది. ఈ ఫోన్‌తోపాటు నెలవారి ప్లాన్‌ను ఉచితంగా అందిస్తున్నది. ఈ ఆఫర్ కింద అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్‌తోపాటు 14జీబీ డాటా, 455 లైవ్ టీవీ చానెళ్లను తిలకించవచ్చును.

# 92 వేల కార్లు రీకాల్ చేసిన హెూండా ఇండియా కారణమిదే




ప్రముఖ కార్ల తయారీ సంస్థ హెూండా ఇండియా వివిధ మోడల్ కార్లు 90,468 యూనిట్లు రీకాల్ చేస్తున్నట్లు ప్రకటించింది. మరో 2,204 కార్లలో స్పేర్ పార్టులు మార్చాల్సి ఉందని పేర్కొంది. ఇందులో హెూండా సిటీ, హెూండా అమేజ్, హెూండా బ్రియో, హెూండా బీఆర్-వీ, హెూండా డబ్ల్యూఆర్-వీ, హెూండా జాజ్, హెూండా అకార్డ్ ఉన్నాయి. 2017 సెప్టెంబర్ నుంచి 2018 జూన్ మధ్య తయారైన కార్లను రీకాల్ చేస్తున్నట్లు తెలిపింది. ఈ కార్లలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపుల్లో డిఫెక్టివ్ ఇంపెల్లర్స్ ఉన్నాయని పేర్కొంది. దీనివల్ల ఇంజిన్ అర్ధంతరంగా ఆగిపోవడం లేదా ఇంజిన్ స్టార్ట్ కాకపోవడం గానీ జరుగుతుందని తెలిపింది. డిఫెక్టెడ్ కార్లలో ఫ్యుయల్ పంప్ ఉచితంగా రీప్లేస్ చేస్తామని వెల్లడించింది. నవంబర్ ఐదో తేదీ నుంచి దశల వారీగా రీప్లేస్ చేస్తామని వివరించింది.

**మోడల్ కారు %-% ఉత్పత్తి సమయం %-% ప్రభావితమైన యూనిట్లు**
**అమేజ్ %-% 2017 సెప్టెంబర్ 19 నుంచి 2018 జూన్ 30 %- 18,851**
**బ్రియో %-% 2017 ఆగస్టు 8 నుంచి 2018 జూన్ 27 %- 3,317**
**బీఆర్-వీ %-% 2017 సెప్టెంబర్ 26 నుంచి 2018 జూన్ 14 %- 4,386**
**సిటీ %-% 2017 సెప్టెంబర్ 4 నుంచి 2018 నుంచి జూన్ 29 %- 32,872**
**జాజ్ %-% 2017 సెప్టెంబర్ 4 నుంచి 2018 జూన్ 29 %- 16,744**
**డబ్ల్యూఆర్-వీ %-% 2017 సెప్టెంబర్ 5 నుంచి 2018 జూన్ 30 %- 14,298**
**అకార్డ్, అమేజ్, బ్రియో, బీఆర్-వీ, సిటీ, సివిక్, జాజ్, డబ్ల్యూఆర్-వీ %-% విడి భాగాల మార్పు - 2,204.**

# 50-ఎంపీ రేర్ కెమెరాతో గ్లోబల్ మార్కెట్లలో పోకో సీ75 ఆవిష్కరణ ఇవీ స్పెషిఫికేషన్స్



షియోమీ అనుబంధ సంస్థ పోకో తన పోకో సీ75 ఫోన్‌ను గ్లోబల్ మార్కెట్లలో ఆవిష్కరించింది. గత ఆగస్టులో ఆవిష్కరించిన రెడ్‌మీ 14 సీ ఫోన్‌ను రీబ్రాండ్ చేసి పోకో సీ75 ఫోన్ ఆవిష్కరించారని తెలుస్తున్నది. పోకో సీ75 ఫోన్ మీడియాటెక్ హెలియో జీ8 అల్ట్రా చిప్ సెట్ తో పని చేస్తుంది. 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ కలిగి ఉంటుంది. 50-మెగా పిక్సెల్ రేర్ కెమెరా, 18 వాట్ల చార్జింగ్ మద్దతుతో 5,160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో పని చేస్తుంది. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ షియోమీ హైపర్ ఓఎస్ స్కిన్ వర్షన్ మీద పని చేస్తుంది. పోకో సీ75 ఫోన్ 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.9,170 (109 డాలర్లు), 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ దాదాపు రూ.10,900 (129 డాలర్లు) పలుకుతుంది. పోకో సీ 75 ఫోన్ బ్లాక్, గోల్డ్, గ్రీన్ రంగుల్లో లభిస్తుంది. 6.88 అంగుళాల హెచ్డీ౦ (720%ఇ% 1640 పిక్సెల్స్) ఎల్సీడీ స్క్రీన్ విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 600 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, మీడియాటెక్ హెలియో జీ81 అల్ట్రా ప్రాసెసర్‌తో పని చేస్తుంది. పోకో సీ75 ఫోన్ 50-మెగా పిక్సెల్ రేర్ కెమెరా, అన్ స్పెసిఫైడ్ యాగ్జిలరీ లెన్స్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 13-మెగా పిక్సెల్స్ సెన్సర్ కెమెరా ఉంటాయి. 4జీ ఎల్టీఈ, డ్యుయల్ బాండ్ వై-ఫై, బ్లూటూత్ 5.4, జీపీఎస్, ఎన్ఎఫ్‌సీ, 3.5 ఎంఎం హెడ్ ఫోన్ జాక్, యూఎస్బీ టైప్ %-% సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. అంబియెంట్ లైట్ సెన్సర్, యాక్సెలరో మీటర్, ఈ-కంపాస్, వర్చువల్ ప్రాగ్జిమిటీ సెన్సర్ ఉంటాయి. 18వాట్ల చార్జింగ్ మద్దతుతో 5160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది.

# ఐసీఐసీఐ బ్యాంకు నికర లాభంలో 18 శాతం వృద్ధి




ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ ఐసీఐసీఐ బ్యాంకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) ద్వితీయ త్రైమాసికంలో రూ.12,948 కోట్ల కన్సాలిడేటెడ్ లాభం గడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 18.8 శాతం వృద్ధిరేటు సాధించింది. స్టాండలోన్ పద్ధతిలో బ్యాంకు లాభం రూ.10,261 కోట్ల (2023-24) నుంచి రూ.11,746 కోట్లకు చేరుకున్నది. గత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ త్రైమాసికంతో పోలిస్తే బ్యాంకు పూర్తి ఆదాయం రూ.40,697 కోట్ల నుంచి రూ.17,714 కోట్లకు పెంచుకున్నది. కీలక నికర వడ్డీ ఆదాయం 9.5 శాతం పుంజుకుని రూ.20,048 కోట్లకు చేరుకున్నది. గత ఆర్థిక సంవత్సరం (2023-24) సెప్టెంబర్ త్రైమాసికంలో వడ్డీ ఆదాయం రూ.34,920 కోట్ల నుంచి రూ.40,537 కోట్లకు పెరిగింది. స్థూల మొండి బకాయిలు 2.48 శాతంగా ఉంటే నికర మొండి బకాయిలు 0.42 శాతానికి దిగి వచ్చాయి.

# కార్లపై పండుగ డిస్కౌంట్ 3 లక్షల వరకు రాయితీ ఇస్తున్న సంస్థలు



పండుగ సీజన్‌పై గంపెడు ఆశలు పెట్టుకున్న ఆటోమొబైల్ సంస్థలకు నిరాశే ఎదురైంది. దసరా నుంచి దీపావళి పండుగ సీజన్‌లో ఈసారి అమ్మకాలు భారీ స్థాయిలో ఉంటాయని ఆశించిన సంస్థలకు కొనుగోలుదారులు పెద్ద షాకిచ్చారు. దీంతో తమ వద్దవున్న స్టాక్‌ను వదిలించుకోవడానికి ఆటోమొబైల్ సంస్థలు ఏకంగా భారీ స్థాయిలో రాయితీలు ప్రకటించాయి. ప్రతియేటా పండుగ సీజన్‌లో అమ్మకాలు రెండంకెల వృద్ధిని నమోదు చేసుకున్న సంస్థలు.. ఈసారి మాత్రం సింగిల్ డిజిట్‌కు పరిమితం కావడంతో కస్టమర్లను ఆకట్టుకోవడానికి రూ.3 లక్షల వరకు డిస్కౌంట్‌ను ప్రకటించాయి. వీటిలో దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాలతోపాటు పలు విదేశీ సంస్థలు కూడా ఉన్నాయి. వీటి వివరాలు..

### టాటా నెక్సాన్

దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన నెక్సాన్‌పై కూడా టాటా మోటర్స్ లక్ష రూపాయల వరకు రాయితీని ఇస్తున్నది. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ, ఈవీ రకాల్లో లభించనున్న ఈ మాడల్‌పై రూ.16 వేల నుంచి రూ.లక్ష రూపాయల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతోపాటు మై23 మాడల్‌పై అదనంగా రూ.15 వేల డిస్కౌంట్ ఇస్తున్నది.

### నిస్సాన్ మ్యాగ్నెట్

నిస్సాన్ మ్యాగ్నెట్‌పై రూ.1.25 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. అమ్ముడిపోని ఇన్వెంటరీలను క్లీయర్ చేసుకోవడంలో భాగంగా ఈ ఎస్‌యూవీపై భారీగా రాయితీని కల్పిస్తున్నది సంస్థ. ప్రస్తుతం ఈ కారు రూ.6 లక్షల నుంచి రూ.10.66 లక్షల లోపు లభించనున్నది.

### మారుతి గ్రాండ్ విటారా

కార్ల తయారీ దిగ్గజం మారుతి సుజుకీ మధ్యస్థాయి ఎస్‌యూవీ హైబ్రిడ్ మాడల్ గ్రాండ్ విటారాను రూ.1.28 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది.

### కియా సెల్టోస్

కొరియాకు చెందిన ఆటోమొబైల్ సంస్థ కియా..తన ఎస్‌యూవీ మాడల్ సెల్టోస్‌పై రూ.1.3 లక్షల వరకు రాయితీని ఇస్తున్నది. దీంట్లో నగదు రాయితీతోపాటు ఎక్సేంజ్ బోనస్, విడిభాగాలపై ప్యాకేజీ కల్పిస్తున్నది. ఈ కారు రూ.10.90 -20.34 లక్షల ధరల శ్రేణిలో లభిస్తున్నది.

### సిట్రాయిన్ సీ3 ఎయిర్‌క్రాస్

సిట్రాయిన్ సీ3 ఎయిర్‌క్రాస్‌పై రూ.1.5 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది సదరు కంపెనీ. మాన్యువల్, ఆటోమేషన్ ట్రాన్స్‌మిషన్‌లో ఈ వాహనం లభిస్తున్నది.

### టాటా సఫారి

టాటా మోటర్ తన మాడల్ సఫారిపై రూ.50 వేల నుంచి రూ.1.4 లక్షల వరకు డిస్కౌంట్‌ను కల్పిస్తున్నది. ఈ ఎస్‌యూవీ మాడల్ రూ.15.49-27.34 లక్షల ధరల శ్రేణిలో లభిస్తున్నది.

### ఎంజీ హెక్టార్

హెక్టార్ మాడల్‌తో దేశీయ మార్కెట్లోకి అడుగుపెట్టిన ఎంజీ మోటర్..కస్టమర్లను ఆకట్టుకోవడానికి భారీ స్థాయిలో రాయితీ ఇస్తున్నది. అన్ని రకాల మాడళ్లపై రూ.2 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతోపాటు గ్లోస్టర్ ఎస్‌యూవీపై రూ.6 లక్షల ధరను తగ్గించింది. దీంతో ధర రూ.38.80 లక్షల నుంచి రూ.43.16 లక్షలకు దిగొచ్చింది.

### మారుతి జిమ్నీ

కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి జిమ్నీ మాడల్‌పై రూ.2.5 లక్షల వరకు డిస్కౌంట్‌ను ప్రకటించింది మారుతి సుజుకీ. ప్రస్తుతం ఈ కారు రూ.12.74 లక్షల నుంచి రూ.14.79 లక్షల మధ్యలో లభిస్తున్నది.

### మహీంద్రా ఎక్స్‌యూవీ 400

మహీంద్రా తన తొలి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ఎక్స్‌యూవీ 400ని రూ.3 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. 7.2 కిలోవాట్ల చార్జర్ కలిగిన మాడల్‌పై అత్యధికంగా రాయితీని ఇస్తున్నది.


# వ్యాపారం చేయాలనే ఆలోచనలో ఉన్నారా ఈ ఐడియా మీ జీవితాన్ని మార్చేస్తుంది





ప్రస్తుతం వ్యాపారం చేయాలనుకుంటున్న వారి సంఖ్య పెరుగుతోంది. పెద్ద పెద్ద చదువులు చదివిన వారు కూడా ఉద్యోగం కంటే వ్యాపారానికే పెద్ద పీట వేస్తున్నారు. తాము నాలుగు రూపాయలు సంపాదించడంతో పాటు మరో నలుగురికి ఉపాధి కల్పించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇందుకోసం రకరకాల మార్గాలను ఎంచుకొని ముందుకు సాగుతున్నారు. నష్టాలు లేని, పెట్టుబడి తక్కువగా ఉండే వ్యాపారాలను మొదలు పెడుతున్నారు. అలాంటి ఒక మంచి బిజినెస్ ఐడియా గురించి ఈరోజు తెలుసుకుందాం. ప్రస్తుతం ముత్యాల సాగుకు మంచి డిమాండ్ ఉంది. మార్కెట్లో పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా ముత్యాల తయారీ ఉండడం లేదు. అందుకే ఈ వ్యాపారాన్ని ప్రారంభించడం ద్వార కళ్లు చెదిరే లాభాలు ఆర్జించవచ్చు. ఇంతకీ ముత్యాలను ఎలా తయారు చేస్తారు.? ఈ వ్యాపారం ప్రారంభించేందుకు ఎంత పెట్టుబడి అవసరపడుతుంది.? లాభాలు ఎలా ఉంటాయి లాంటి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. ముత్యాలను సాగుకు అక్టోబర్ డిసెంబర్ సరైన సమయంగా చెబుతుంటారు. ఈ సాగును ప్రారంభించాలంటే 500 చదరపు అడుగుల విస్తీర్ణంలో నీటి కొలను నిర్మించుకోవాల్సి ఉంటుంది. అనంతరం ఆయిస్టలరను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఒక్కో ఆయిస్టర్ నుంచి ఒక ముత్యతం లభిస్తుంది. ఆయిస్టర్ల ధర విషయానికొస్తే రూ. 15 నుంచి రూ. 25 వరు ఉంటుంది. ఉదాహరణకు మీరు ఒక వంద ఆయిస్టర్లతో వ్యాపారం ప్రారంభించారనుకుంటే రూ. 20 వేల పెట్టుబడి అవసరపడుతుంది. ఆయిస్టర్ నుంచి ముత్తం తయారవ్వడానికి 15 నుంచి 20 నెలలు పడుతుంది. మార్కెట్లో ఒక్కో ముత్యం ధర నాణ్యత బట్టి రూ. 300 నుంచి రూ. 1500 వరకు ఉంటుంది. ఇక మరింత నాణ్యమైన ముత్రాలకు అంతర్జాతీయ మార్కెట్లో ఏకంగా రూ. 10 వేల వరకు కూడా ఉన్నాయి. సరాసరి ఒక్కో ముత్యం రూ. 1000 చొప్పున అమ్ముడుపోయినా రూ. లక్షల్లో డబ్బులు సంపాదించొచ్చు. ముత్యాల సాగుకు ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఆధ్వర్యంలో సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్రెష్ వాటర్ ఆక్వాకల్చర్ శిక్షణ ఇస్తుంది.


# నవంబర్ 1 నుంచి టెలికాం రంగంలో భారీ మార్పు ఇకపై మీకు నో టెన్షన్











మెసేజ్ ట్రాకింగ్‌ను అమలు చేయాలని ఇటీవల టెలికాం కంపెనీలను ఆదేశించింది. ఇందుకోసం టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా నవంబర్ 1వ తేదీని నిర్ణయించింది. కొత్త టెలికాం నిబంధనలు వారం తర్వాత అమల్లోకి రానున్నాయి. ఇటీవల టెలికాం నిబంధనలను మార్చింది. ఫేక్, స్పామ్ కాల్స్ నిరోధించడానికి ట్రాయ్ ప్రధానంగా నిబంధనలను తీసుకువచ్చింది. ట్రాయ్ చేసిన కొత్త మార్పులు నవంబర్ 1 నుండి దేశవ్యాప్తంగా అమలులోకి వస్తాయి. అందుకే మీరు జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా, బీఎస్ఎన్ఎల్ వంటి ఏదైనా ఆపరేటర్‌కు కస్టమర్ అయితే అది మీకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇటీవల టెలికాం నిబంధనలను మార్చింది. ఫేక్, స్పామ్ కాల్స్ నిరోధించడానికి ట్రాయ్ ప్రధానంగా నిబంధనలను తీసుకువచ్చింది. ట్రాయ్ చేసిన కొత్త మార్పులు నవంబర్ 1 నుండి దేశవ్యాప్తంగా అమలులోకి వస్తాయి. అందుకే మీరు జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా, బీఎస్ఎన్ఎల్ వంటి ఏదైనా ఆపరేటర్‌కు కస్టమర్ అయితే అది మీకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మెసేజ్ ట్రాకింగ్‌ను అమలు చేయాలని ఇటీవల ట్రాయ్ టెలికాం కంపెనీలను ఆదేశించింది. ఇందుకోసం టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా నవంబర్ 1వ తేదీని నిర్ణయించింది. కొత్త టెలికాం నిబంధనలు అమల్లోకి రానున్నాయి. మెసేజ్ ట్రాకింగ్‌ను అమలు చేయాలని ఇటీవల ట్రాయ్ టెలికాం కంపెనీలను ఆదేశించింది. ఇందుకోసం టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా నవంబర్ 1వ తేదీని నిర్ణయించింది. కొత్త టెలికాం నిబంధనలు అమల్లోకి రానున్నాయి. మెసేజ్ డిటెక్షన్ అంటే.. మొబైల్ ఫోన్‌ల నుండి వచ్చే అన్ని ఫేక్ కాల్స్, మెసేజ్‌లను ఆపడానికి పనిచేసే సిస్టమ్ ఇది. నవంబర్ 1, 2024 నుండి మీ ఫోన్‌కి నకిలీ, స్పామ్ కాల్‌ల పర్యవేక్షణ పెరుగుతుంది. ఈ కొత్త %ు=ూ×% నియమం నకిలీ కాల్‌లను గుర్తించడం, ట్రాక్ చేయడం సులభం చేస్తుంది. మెసేజ్ డిటెక్షన్ అంటే.. మొబైల్ ఫోన్‌ల నుండి వచ్చే అన్ని ఫేక్ కాల్స్, మెసేజ్‌లను ఆపడానికి పనిచేసే సిస్టమ్ ఇది. నవంబర్ 1, 2024 నుండి మీ ఫోన్‌కి నకిలీ, స్పామ్ కాల్‌ల పర్యవేక్షణ పెరుగుతుంది. ఈ కొత్త %ు=ూ×% నియమం నకిలీ కాల్‌లను గుర్తించడం, ట్రాక్ చేయడం సులభం చేస్తుంది. ఆగస్టు నెలలో అన్ని టెలికాం ఆపరేటర్లకు ట్రాయ్ నోటీసులు జారీ చేసింది. టెలిమార్కెటింగ్ లేదా ఏదైనా ప్రమోషన్‌కు సంబంధించిన బ్యాంకులు, ఇ-కామర్స్, ఆర్థిక సంస్థల నుండి వచ్చే అన్ని సందేశాలను బ్లాక్ చేయాలని %ు=ూ×% తెలిపింది.ఆగస్టు నెలలో అన్ని టెలికాం ఆపరేటర్లకు ట్రాయ్ నోటీసులు జారీ చేసింది. టెలిమార్కెటింగ్ లేదా ఏదైనా ప్రమోషన్‌కు సంబంధించిన బ్యాంకులు, ఇ-కామర్స్, ఆర్థిక సంస్థల నుండి వచ్చే అన్ని సందేశాలను బ్లాక్ చేయాలని %ు=ూ×% తెలిపింది. టెలిమార్కెటింగ్ సందేశాలు, కాల్‌లను నిరోధించాలని ట్రాయ్ తన మార్గదర్శకాల్లో పేర్కొంది. ఈ సిస్టమ్ ద్వారా వినియోగదారులకు ఇబ్బందులు తొలగనున్నాయి. అయితే, కొత్త నిబంధన అమలులోకి వచ్చిన తర్వాత ఇది కొందరికి సమస్యగా మారుతుంది.టెలిమార్కెటింగ్ సందేశాలు, కాల్‌లను నిరోధించాలని ట్రాయ్ తన మార్గదర్శకాల్లో పేర్కొంది. ఈ సిస్టమ్ ద్వారా వినియోగదారులకు ఇబ్బందులు తొలగనున్నాయి. అయితే, కొత్త నిబంధన అమలులోకి వచ్చిన తర్వాత ఇది కొందరికి సమస్యగా మారుతుంది. సమస్య ఏమిటంటే అవసరమైన బ్యాంకింగ్ సందేశాలు, ఓటీపీలను స్వీకరించడంలో ఇది ఆలస్యం కావచ్చు. అటువంటి పరిస్థితిలో ఆన్‌లైన్ చెల్లింపులు బ్లాక్ కావచ్చు. భారతదేశంలో ప్రతిరోజూ దాదాపు 1.5 నుండి 1.7 బిలియన్ల వాణిజ్య సందేశాలు వస్తున్నాయి. సమస్య ఏమిటంటే అవసరమైన బ్యాంకింగ్ సందేశాలు, ఓటీపీలను స్వీకరించడంలో ఇది ఆలస్యం కావచ్చు. అటువంటి పరిస్థితిలో ఆన్‌లైన్ చెల్లింపులు బ్లాక్ కావచ్చు. భారతదేశంలో ప్రతిరోజూ దాదాపు 1.5 నుండి 1.7 బిలియన్ల వాణిజ్య సందేశాలు వస్తున్నాయి.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com